
# త్యాగమూర్తి



*ప్రేమ ఇస్తుంది; కాని కోరదు అంటారు. అంతగా ప్రేమించగల శక్తిమాత్రం అరుదుగా ఉంటుంది. పరిగ్రహించినవారి పరిస్థితి భిన్నం. అర్థం చేసుకోలేరు. జీవితం దుఃఖ భాజనమూ చేసుకొంటారు*

---

**పాఠకమహాశయులకు** నమస్కారాలు. నాపేరు రాధ. చేసిన పాపం చెప్పుకుంటే పోతుంది. నిజానికి నేను శారీరకంగా ఏ పాపమూ చెయ్యలేదు. అది మానసికమైందే.

మాది విజయవాడ. మా నాన్న పెద్ద వ్యాపారస్థుడు; లక్షాధికారి. ఆయనవద్ద పనిచేస్తున్న వ్యక్తి నమ్మించి ద్రోహం చేశాడు. లక్ష రూపాయలవరకూ డబ్బు అపహరించి స్వయంగా వ్యాపారం పెట్టుకున్నాడు. బ్లాక్‌మార్కెట్‌లో విపరీతమైన లాభాలు పొంది కోటీశ్వరుడయ్యాడు. భగవంతుడు మోసగాళ్లకే మరింత సహాయం చేస్తాడేమో! బందరుకాలవ ఈవలి ఒడ్డున ఒక పెద్ద బంగళా కట్టించి చుట్టూ పెద్ద పండ్లతోట, పూలతోట వేయించుకున్నాడు మా శత్రువు.

నా చిన్నతనంలోనే మా కుటుంబం కష్టాలపాలయింది. అయినా మా నాన్న ధైర్యంగా ఏటికి ఎదురీది మమ్మల్ని పోషించారు. కష్టపడి నన్నుచదివించారు.

మాకు మిగిలిన మడులూ, మాన్యాలూ అమ్ముకొని బందరుకాలవ ఆవలి గట్టునున్న కృష్ణలంకలో కాపురం పెట్టుకున్నాం. ఈవలి గట్టున మా శత్రువు కుటుంబం. మా రెండు కుటుంబాలమధ్యా పచ్చనిగడ్డి వేస్తే

---

గిడుతూరి సూర్యం

భగ్గుమనేది.

కాలవమీద వంతెన లేదు. ఒక బల్లకట్టు మాత్రం అటూ యిటూ నడుస్తూండేది. కాలవ రెండుగట్లా వరుసనా నేరేడుచెట్లూ, పున్నాగాలూ, సీమచింతలూ, మామిళ్ళూనూ. రహదారి పడవలూ, సరుకులు తీసుకువెళ్ళే పడవలూ, వీటని త్రాళ్ళతో లాగుతూ కమ్మని పాటలు పాడుకొనే పడవవాళ్ళూనూ.

నేనప్పటికింకా చిన్నపిల్లను. రోజూ సాయంత్రం మా నాన్న నన్ను షికారుగా మావైపు గట్టుమీద నడిపించేవారు. బల్లకట్టు ఎక్కి అవలిగట్టుకు వెళ్దాం నాన్నా అనేసరికి, ఆయనకు ఎక్కడలేని కోపం వచ్చేది. మా శత్రువు బంగళా చూపించి "వాడేనమ్మా మన గొంతు కోసింది. ఆ చాయలకైనా వెళ్ల కూడదు" అని అనేవారు. నాకూ వాళ్ళమీద కోపం వచ్చేది. అవలిగట్టున రోజూ మల్లెపూల వంటి తెల్లని చొక్కా, తెల్లని నిక్కరూ తొడుక్కొని, ఒక కుర్రాడు పుస్తకం తెరిచి చదువుకుంటూ నడిచేవాడు. "ఆ కుర్రాడు చూడూ, ఎంత ముద్దుగా చదువుకుంటున్నాడో!" అని మా నాన్న నన్ను దెప్పిపొడుస్తూ అనేవారు. నాకు పౌరుషం వచ్చి "నేనుమాత్రం బాగా చదువుకోవడంలేదా, నాన్నా?" అని అనేదాన్ని. మా నాన్న చిరునవ్వు నవ్వి, "గుమ్మడికాయల దొంగవలె భుజాలు తడుముకుంటావెందుకే, రాధా?" అని అనేవారు.

మా నాన్న షికారుకురానిరోజున నేనొక్కర్తినే వచ్చేదాన్ని. ఆ కుర్రాడివైపే చూసేదాన్ని. ఒక్కొక్కప్పుడు అతడూ నావైపు చూసేవాడు. మేమిద్దరం కలిసి ఆడుకుంటే ఎంత బాగుంటుంది! ఆ కుర్రాడు బల్లకట్టు మీద యీవలి వైపుకు ఎందుకు రాడు? అతని ముక్కూ మొగం ఎలా ఉంటుందో? ఒకవేళ ఆ కుర్రాడు మా శత్రువు కొడుకే అయితే, మేమిద్దరం ఆడుకుంటూ ఉండగా మా నాన్నే చూస్తే నావీపు చిట్లిపోదూ? అయినా ఆ కుర్రాడికీ, నాకూ ఏం సంబంధం?—ఇలాంటిఆలోచనలన్నీ నా చిన్న మెదడులో మెదలుతూ ఉండేవి.

మా శత్రువు చివరికి నికృష్టపుచావు చచ్చినట్టు మాకు తెలిసింది. ఆ రోజు మా ఇంట్లో పండగ చేసుకున్నంతయింది. మోసగాళ్లను భగవంతుడు క్షమించగలడా? ఆ రోజు సాయంత్రం నేనూ, మా నాన్నా గట్టుమీదికి వెళ్లాం. కాని అవలి గట్టున ఆ కుర్రాడు అగుపించలేదు. ఎందుకో నా కొంప మునిగిపోయినంత విచారం కలిగింది నాకు.

అంతే. ఆ తర్వాత ఆ కుర్రాడు యిక అవలి గట్టున అగుపించనేలేదు. ఆ కుర్రాడి ముఖం చూడలేకపోయానే? అతనితో కలిసి ఆడుకోలేకపోయానే? పోనీ, నేనైనా బల్లకట్టుమీద అవలిగట్టుకు వెళ్లి అతనిని కలుసుకోలేకపోయానే?—అని దిగులు చెందాను.

* * *

కాలచక్రం గిర్రున తిరిగిపోయింది. నేను గుంటూరు కాలేజీలో బి. ఎ. చదువుతున్నాను. సెలవుల్లో విజయవాడ వెళ్లినప్పుడల్లా ఒంటరిగా కాలవగట్టున నడిచేదాన్ని. అవే చెట్లు; అవే పడవలు; అవే పాటలు! కాని, ఆ కుర్రాడు మాత్రం అదృశ్యం. నాలాగే అతడు కూడా పెద్దవాడయ్యుంటాడు కదా? అవలి గట్టునున్న శత్రువును యిప్పుడు విరోధిగా పరిగణించలేకపోయాను. నా విద్యే నాకా మార్పు కలిగించిందేమో? నాకే శక్తి ఉంటే ఆ కాలవమీద వంతెన కట్టించి మా రెండు కుటుంబాలకూ స్నేహాన్ని కుదిర్చేదానినేమో?

మా కాలేజీలో మురళి అనే విద్యార్థి ఉండేవాడు. మా ఆడపిల్లలంతా అతనిని గేలి చేసేవారు. ఎందుకంటే అతడు ప్రవరాఖ్యునికంటే అన్యాయం. ఆడపిల్లలవంక తలయెత్తి చూడడు. పలకరించినా మాట్లాడడు. అతని అందాన్ని చూసి మేమంతా ద్వేషించేవాళ్లం. అందానికి తగిన వినయం, నిరాడంబరత. ఎప్పుడూ తెల్లని చొక్కా, తెల్లని పైజామా తొడుక్కొనేవాడు. అతడిని చూసేసరికి నాకెందుకో కాలవగట్టుమీది కుర్రాడు జ్ఞాపకం వచ్చేవాడు. మురళి మేధావి. ఫస్టుమార్కులన్నీ అతనివే. అతడు వక్తృత్వపు పోటీలలో వేదికపై నిలబడి విషయ పరిజ్ఞానంతో ధారాళంగా మాట్లాడుతూ ఉంటే యీ మేదకుడికి ఇంత చావుతెలివి ఎక్కడినుంచి వచ్చిందా అని ఆశ్చర్యపడని ఆడపిల్లలు లేరు. చివరికి అతడే బంగారుపతకం కొట్టేశాడు.

మురళి అంటే నాకెందుకో మంచి అభిమానం ఏర్పడింది. అతనితో కొద్ది నిమిషాలు మాట్లాడాలనిపించింది. కాని ధైర్యం చాల్లేదు. ఒక ఆడపిల్ల మగపిల్లవానితో మాట్లాడిందీ అంటే మర్నాడు కాలేజి బ్లాక్‌బోర్డుమీద వాళ పేర్లు ఎక్కాల్సిందేమాటే.

మా ఆడపిల్లల హాస్టల్‌లో నేను చలాకీగా ఉండేదాన్ని. చక్కగా పాడేదానిని. ఈ సంగతి ఎలా తెలిసిందో, ఒక రోజు మా తెనుగు లెక్చరర్ శర్మగారూ, కాలేజీ విడిచిపెట్టినతర్వాత నాతో మాట్లాడాలన్నారు. నేనూ, నా రూమ్‌మేటు సరళా శర్మగారివద్దకు వెళ్లాం. అక్కడ మురళి, అతని స్నేహితుడు మధు, కొంతమంది ఆడపిల్లలు ఉన్నారు. అంతర కళాశాలల నాటికల పోటీలు జరగబోతున్నాయి.

"మన కళాశాల తరఫున 'మహాభినిష్క్రమణం' నాటికను వెయ్యాలని తీర్మానించుకున్నాం. నీవు యశోధర పాత్రను వేయాలమ్మా" అన్నారు శర్మగారు. ఆడపిల్లలంతా చేతులు తట్టారు.

"నేనెప్పుడూ వేదికమీదికి వెళ్లలేదు. పైగా మా నాన్నగారికి తెలిస్తే పకోగించుకుంటారు" అన్నాను.

"ఇది యిరవయ్యో శతాబ్దం. నీవిలా భయపడితే ఎలా? మీ నాన్నగారికి ఉత్తరం వ్రాసి అనుమతి తెప్పిస్తాను. అంతవరకు రిహార్సల్సుకు హాజరవ్వు. సరేనా? మన కాలేజీ నాటకశాలలోనే రిహార్సల్సు. ఈ మురళిని ఎరుగుదువు కదూ? ఈయనే దర్శకుడు. సిద్ధార్థుని పాత్రను కూడా ఇతడే నిర్వహిస్తాడు. రేపటినుంచే రిహార్సల్సు ఆరంభం. ఏమంటావ్?" అన్నారు శర్మగారు.

సరేనని తల ఊపాను. నా స్నేహితురాళ్లంతా ఉత్సాహంకొద్దీ కరతాళధ్వనులు చేశారు. "తప్పట్లు కొట్టడంకాదు. మీరంతా యీమె చెలికత్తెలుగా నటించాలి" అని శర్మగారు అనేసరికి ఆడపిల్లలంతా మొదట పేలవమైపోయి తర్వాత "ఓ" అని ఏకకంఠంతో పలికారు.

ఆ రాత్రి నాకు సరిగా నిద్ర పట్టలేదు. మురళితో స్నేహం చేసుకోవాలన్న వాంఛ యీడేరే సమయం ఆసన్నమవుతున్నందుకు నా ఆనందానికి మేరలేకపోయింది. గుండె దడదడా కొట్టుకుంది. ముఖంమీద ముచ్చెమట బిందువులు నిలిచాయి.

## జనం:మనం

**రాజశ్రీ**

జనం - మనం
మనం - జనం
జనమంటే మనం
మనమంటే జనం.

విశ్వవాణి పిలుపులలో
వింతవింత గొంతుకలం;
ప్రకృతి కర్మాగారంలో
పలురకాల కార్మికులం,

కడలితల్లి మూర్ఛనలో
క్రొత్త క్రొత్త సంగతులం:
మరపురాని చరిత్రలో
జీవశ్రుతుల కనుశ్రుతులం.

పరుగెత్తే కాలానికి
బాటతెరుచు బాధితులం;
జగద్రహస్య సిద్ధాంతపు
సాధకులం; శోధకులం. *

రిహార్సల్సు జరిగిన పదిహేను రోజులూ పదిహేను గడియలవలె గడిచిపోయాయి. మురళి మాతోపడ్డ అవస్థ అంతా ఇంతా కాదు. ప్రాంప్టింగ్ ఉండకూడదు. సంభాషణలు నోటికి రావాలి. నటన, కదలికలు సహజంగా ఉండాలి. సమయం చిక్కిందికదా అని మగపిల్లలు ఆడపిల్లలతో గప్పాలు కొట్టుకుంటూ కాలాన్ని వృథా చేయకూడదు. క్రమశిక్షణ ఉండాలి. మనస్ఫూర్తిగా పనిలో నిమగ్నం కావాలి — ఇవీ ఆయన సిద్ధాంతాలు. వాటిని తు చ తప్పకుండా అమలులో పెట్టేవాడు. అతనికున్న ఓపిక, ప్రశాంతత, ఉత్సాహం, కార్యదీక్ష, ఎప్పుడూ నవ్వుముఖంతో మాట్లాడే తీరు ఇవన్నీ చూసి, మేమంతా చకితులమయ్యేవాళ్లం. ఆయనపై నాకున్న అభిమానం అనురాగంగా మారింది. మా ఉభయులకూ స్నేహం కలిసింది. రిహార్సల్సు ముగిసిన వెంటనే మమ్మల్నందర్నీ హాస్టల్‌వరకూ సాగనంపేవాడు. దారిలో అనేక విషయాలు మాట్లాడుకుంటూ నడిచేవాళ్లం.

"మానవసేవే మాధవసేవ. దేశభక్తి, జాతీయ సమైక్యం మనకెంతో అవసరం. విద్యార్థులు రాజకీయాలను సంపూర్ణంగా గ్రాహ్యం చేసుకోవడం మంచిదేగాని వాటిలో పాల్గొనడం మంచిదికాదు. విద్యాభ్యాసం విజ్ఞానాన్ని అభివృద్ధిపరుచుకోవడానికేగాని ఉద్యోగాలు సంపాదించుకోవడానికి కాదు. చదువుకున్న ప్రతి విద్యార్థి గాంధీమహాత్ముడు కన్న కలలను ఆచరణలో పెట్టినట్లైతే మన దేశం ఎంతో బాగుపడుతుంది. మన దేశపు సంప్రదాయాలూ, ప్రాచీన సంస్కృతీ నిజంగా ఎంతో గర్వించదగ్గవి. అయినా యీ వారసత్వం దేశానికి తలకు మించిన భారంగా ఉంది. ఈ ఆధునికయుగంలో కూడా ఏ కులంవారు ఆ కులంవారినే పెళ్లి చేసుకోవాలి; అలాచేసుకోకపోతే కులబహిష్కారం. మనకు కుల భేదాలే కాకుండా జాతి భేదాలుకూడా ఉన్నాయి. పంజాబీ, మరాఠీ, బెంగాలీ యిలా అనేక జాతులు. ఒక జాతికీ, మరొక జాతికీ మధ్య సంబంధబాంధవ్యాలు నిషేధం. ఇలా ఉంటే మన దేశంలో సమైక్యం ఎలా నెలకొంటుంది? కాబట్టి మన తరంవారంతా యిలాంటి భేదాలనూ, ద్వేషాలనూ, సంకుచితభావాలనూ రూపుమాపాలి" అని మురళి మా అందరికీ చెబుతూంటే మాకెంతో ఉత్సాహంగా ఉండేది. ఇటువంటి వ్యక్తి నాకు భర్తగా లభిస్తే నేనెంత అదృష్టవంతురాలనో అని భావించాను.

రాకుమారుడు సిద్ధార్థుడు రథంలో కూర్చుని తొలిసారిగా ఈ లోకాన్ని తొంగి చూశాడు. జరతో కాటికి కాలుచాపిన వృద్ధుడూ, ఏడుకట్ల సవారిపై శ్మశానవాటికకు ఏగుతున్న శవమూ, రోగాలతో క్రుంగి కృశించిపోయిన బిచ్చగాళ్లూ అగుపించేసరికి అతని ముఖారవిందం ముకుళించుకుపోయింది. అతడు యశోధర అంతఃపురానికి వచ్చాడు. అమాయకురాలైన యశోధర అతని హృదయంలో చెలరేగుతున్న ఆవేదనను అర్థం చేసుకోలేకపోయింది. బిడ్డను అందించింది. ఆ రాత్రే సిద్ధార్థుడు మమతాబంధాలను తెంచుకొని మానవ కల్యాణాన్వేషణకొరకై నిర్గమించాడు.

తెర వాలింది. కాలేజీ హాలు కరతాళధ్వనులతో ప్రతిధ్వనించింది. మా నాన్నకూడా ప్రదర్శనకు వచ్చాడు. శర్మగారు మురళిని మా నాన్నకు పరిచయం చేశారు. "మీ దేశీఊరు? ఏ కులం? తల్లితండ్రు లెవరు?" ఇలాంటి ప్రశ్నలే అడిగారు. "క్షమించాలి. తర్వాత మాట్లాడుకుందాం" అని పలికి గ్రీన్‌రూమ్‌లోకి వెళ్లిపోయాడు మురళి. అలాంటి ప్రశ్నలు అతనికి నచ్చవని నాకు తెలుసు.

మా నాటకానికే ప్రథమ బహుమతి లభించింది. అంతేకాదు. ఉత్తమ నటుడుగా మురళినే ఎన్నుకున్నారు. మా శర్మగారి ఆనందానికి మేరలేదు.

విదేశాలలో ప్రేమించి పెళ్లి చేసుకుంటారట. స్నేహం, అనురాగం, ప్రేమ, ఒకరి మనస్తత్వాన్ని మరొకరు అర్థం చేసుకోవడం. మనసులూ, మనస్తత్వాలూ కలిస్తే ప్రేమికులు తమ దాంపత్య జీవితాన్ని ఒడుదుడుకులు లేకుండా హాయిగా గడుపుకోగలుగుతారు. అదే మంచి పద్ధతేమో? నేను మురళిని ప్రేమిస్తున్న సంగతి నా మనసుకు స్పష్టమైపోయింది. కాని అతడు నన్ను ప్రేమిస్తున్నాడో, లేదో తెలియదు. నేను ప్రతిభావంతురాలననీ, ఏకసంతగ్రాహిననీ అతడు ప్రశంసించినట్లు సరళ నాతో ఒకసారి చెప్పింది. మా యిద్దరికీ మంచి జోడు కలిసిందని నన్ను ఉడికించింది.

కాలేజీ పరీక్షలు అయిపోయాయి. నేనూ, మురళీ రైలుకట్టవెంట మౌనంగా నడుస్తున్నాం. ఇద్దరి హృదయాలూ ఆలోచనలతో నిండిపోయాయి. చివరికి అతడు అకస్మాత్తుగా అన్నాడు:

"రాధా! నిన్ను నేను ప్రేమిస్తున్నాను."

ఆ మాట వినేసరికి ఆనందాన్ని భరించలేక నా గుండె ఆగిపోయినంతపనయింది. ఆనంద బాష్పాలు నా కన్నులవెంట రాలాయి. నేనూ ఆమాటే చెప్పాలని ఎన్నోసార్లు ప్రయత్నించాను. కాని ధైర్యం చాల్లేదు.

"అంతకంటే అదృష్టం నాకు వేరే ఏముంది" అని తడబడుతూ అన్నాను.

"ఐతే మీ నాన్నగారితో మాట్లాడుతాను" అన్నాడు.

ఒక రోజు మురళి మా యింటికి వచ్చాడు. చూడగానే గుర్తుపట్టారు మా నాన్న. నన్నూ, మా అమ్మనూ ఎలుగెత్తి పిలిచారు. మురళిని చూడగానే ఎక్కడలేని సిగ్గూ నన్ను ముంచుకు వచ్చింది. "అమ్మాయ్! కాఫీ పట్టుకురా" అన్నారు నాన్న. అదే తడవుగా వంటింట్లోకి పరుగెత్తాను. అయినా ఒక చెవినిమాత్రం వారి సంభాషణపైనే ఉంచాను.

మురళి మా శత్రువు కొడుకు అని తెలియడంతోనే మా నాన్న దెబ్బతిన్న త్రాచుపాము వలె బుస్సునలేచారు. మురళి తండ్రిని నానా మాటలూ అన్నారు. అతడు చేసిన మోసాన్ని చెప్పారు. అలాటి స్వామిద్రోహి కుటుంబంతో "వియ్యమందడమా? అసంభవం. నీవు అతని కొడుకువని తెలిస్తే నా గడపలో కాలు పెట్టనిచ్చే వాణ్ణేకాదు. బయటికి నడు" అని మా నాన్న అన్నారు.

మురళి చిరునవ్వు నవ్వాడు. "మీరు చెప్పే మాటలు వింటుంటే తోడేలూ మేకపిల్ల కథ గుర్తుకు వస్తున్నది. పెద్దలు చేసిన తప్పులకు పిల్లల్ని శిక్షించడం ధర్మమంటారా? నేను



ఏటినుంచి

చిత్రం—రావాడ కృష్ణ (ధవళేశ్వరం)

మీ అమ్మాయిని ప్రేమించాను. పెళ్లి చేసుకోవాలనుకున్నాను. గతంలో మా నాన్న ఏదో చేశాడని ఇప్పుడు మీరు మమ్మల్ని శిక్షిస్తున్నారు. సరే, మీ యిష్టం. సెలవు" అని మురళి చరచరా వెళ్లిపోయాడు.

"మురళీ!" అని పెద్దగా అరిచి అతని వద్దకు పరుగెత్తబోయాను. మా నాన్న అడ్డగించి నన్ను మా అమ్మమీదికి నెట్టివేశారు. నాలుగు తిట్టారు. నేను ఇన్నాళ్లూ కట్టుకున్న ఆశాసౌధాలన్నీ గాలిమేడల్లా కూలిపోయాయి. కన్నీరు మున్నీరుగా దుఃఖించాను. మా అమ్మ నన్ను ఓదార్చింది.

పది రోజులు గడిచిపోయాయి. మురళిని ఏ విధంగానైనా కలుసుకోవాలని నిర్ణయించు

# ఆ నాడు

వి. రాజగోపాలరావు

మురళిరాదానాడు!
మఱువలేనినాడు!
మురియు పసిపాపనై
పరువులెత్తిననాడు

మరులలో విరివోలె
మురువు సూపిననాడు,
చిరునవ్వు సిరులెల్ల
ధరణి జిల్కిననాడు.

జీవనప్రాభాత
నవ్యకాంతిస్థగిత
జగతిలో చిన్నారి
సొగసులీనిననాడు.

నాసూత్న సామ్రాజ్య
విశ్వంభరాపీఠి
నెదురెవ్వరును లేని

ముదమునొందిననాడు.

ఈర్ష్యా జుగుప్స వి
ద్వేష వైషమ్యాధి
కాశానిలములచే
గాసినొందనినాడు.

జీవసంభరణంబు
భావించి బ్రతుకులో
అనుదినము అగచాట్ల
ననుభవింపనినాడు.

కలతనొందిన మనో
నిలయాంతరమ్ములో

ఆశాంకురంబునై
మోసులెత్తిననాడు.
శాంతి సంతోష సం
క్రాంతి నిండిననాడు,
ఏడ్పునవ్వులు మదిన్
గాడ్పు రేపనినాడు.
మఱువజాలని మోద
ఝురులు పాటిననాడు!
ఆనాడు! ఆనాడు!
కానలేనినాడు!
ఆదియె నాచరితలో
మధుర స్వర్ణయుగంబు!
స్మృతిపథాంతరములో
అతుల శాంతియుగంబు!
మఱువలేనానాడు!
మరలిరాదీనాడు!

కున్నాను. పెళ్లి అయ్యేవరకు గడప కదలడానికి వీల్లేదని మా నాన్న ఆజ్ఞ. "మానసికంగా మురళిని నేను పెళ్లి చేసుకున్నాను. అతడే నా భర్త. నాకు పెళ్లి చేయదలుచుకుంటే అతనికే యిచ్చి పెళ్లి చేయండి. లేదా నన్ను యిలాగే బ్రహ్మచారిణిగా ఉండిపోనివ్వండి. అంతేగాని వేరే ఎవరికో నన్ను అంటగట్టి నా జీవితాన్ని నాశనం చెయ్యకండి" అని నేను ఖచ్చితంగా అనేశాను.

"వ్యవహారం అంతవరకు ముదిరిందీ? కని, పెంచి, పెద్దచేసి, విద్యాబుద్ధులు గరపినందు కేనా యీగుణపాఠం నేర్పుతున్నావు? చూస్తాను" అని మా నాన్న విసురుగా వెళ్లిపోయార్ను.

ఆయన అటు బయటికి వెళ్లగానే నేను వెలుపలికి వచ్చి కాలవ గట్టుమీదికి పరుగెత్తాను. బల్లకట్టు ఎక్కి అవతలి గట్టుకు వెళ్లి తిన్నగా మురళి యింట్లోకి పరుగెత్తాను. మురళి తల్లి తెల్లని చీర కట్టుకొని ఏదో గ్రంథాన్ని చదువు కుంటూ సోఫాలో కూర్చుని ఉంది. నన్ను చూడడంతోటే "రాధా! వచ్చావా? కూర్చో" అని ఆప్యాయంగా ఆహ్వానించింది. మురళి నా సంగతంతా తన తల్లికి చెప్పినట్టు స్పష్ట మయింది. మా యింటినుండి తిరిగి వచ్చిన రోజునుండీ మురళికి మనస్సు ఏమీ బాగుండక పోవడంవల్ల కాకినాడలోని స్నేహితుడిని చూడ్డానికి వెళ్లాడట. మా నాన్నగారు కోప గించుకోవడంలో దోషంలేదనీ, తన భర్త చేసినది అన్యాయమేననీ, కానీ ఆ కారణంగా పసివారమ్మైన మా జీవితకుసుమాలను త్రుంచి వేయడం మంచిదికాదనీ, మురళి తిరిగి రావడం తోటే స్వయంగా మా యింటికి వచ్చి మా తల్లితండ్రుల క్షమాపణ అడిగి సంబంధాన్ని ఖాయం చేస్తాననీ, నన్ను ఏమీ దిగులు పెట్టుకో వద్దనీ ఆమె చెప్పింది. ఆ సాధ్వీగుణాలే మురళికి వచ్చాయని గ్రహించగలిగాను. ఆమె పాదాలకు నమస్కరించి యింటికి వచ్చేశాను.

మా నాన్న సంబంధాలకోసం తిరిగి తిరిగి బేజారైపోయారు. అంతా బ్లాక్‌లో వరదక్షిణ ఏభై వేలిస్తారా, పాతిక వేలిస్తారా అని అడిగే వారే.

మురళి మా యింటికి వచ్చాడు. "మంచి మనిషికి ఒక మాట. మంచి గొడ్డుకు ఒక దెబ్బ. మళ్లీ ఏ ముఖంపెట్టుకు మా గడప తొక్కావ్?" అని మా నాన్న అన్నారు.

"పెద్దల దూషణలు పిన్నలకు దీవెనలే. మా తల్లిగారే మీవద్దకు వచ్చి క్షమాపణ వేడుకోవాలనుకున్నారు. మా నాన్న మిమ్మల్ని మోసంచేయడం అన్యాయం. మీనుండి లక్ష రూపాయలు అపహరించారుకదూ? ఇదిగో చెక్కు. స్వీకరించండి. మా నాన్నను క్షమించి అతని ఆత్మకు శాంతినివ్వండి. ఇప్పటికైనా మన ఉభయుల కుటుంబాలూ ఏ కక్షలూ, ద్వేషాలూ లేకుండా స్నేహంగా ఉండడం మంచిది. రాధ పెళ్ళికి మమ్మల్ని ఆహ్వానిస్తారు కదూ?" అని పలికి లక్ష రూపాయల చెక్కును బలవం తంగా మా నాన్న చేతిలోపెట్టి వెళ్ళిపోయాడు మురళి.

అతని ఉదారస్వభావానికీ, త్యాగబుద్ధికీ, నిబ్బరానికీ మేమంతా నిశ్చేష్టులమైపోయాము. మా నాన్న ముఖంలో నెత్తురుచుక్క లేకుండా అయిపోయింది. "మనం ఎంతో పుణ్యం చేసు కుంటేనేగాని అలాంటి గుణవంతుడు మనకు అల్లుడుగా దొరకడు. మీరు వెంటనే వెళ్లి అతని తల్లితో మాట్లాడి యీ సంబంధాన్ని ఖాయం చెయ్యండి" అని మా అమ్మ మా నాన్నను బతిమాలింది.

"ఇన్నాళ్లూ ద్వేషించిన శత్రువు గడప ఏ ముఖంతో తొక్కను? పైగా మురళిని నానామాటలూ అన్నాను" అని మా నాన్న అభిమానంతో కుమిలిపోయారు.

"ఇది మన అమ్మాయి జీవితసమస్య. ఒక్కగానొక బిడ్డ. కక్షలకూ, అభిమానాలకూ మన బిడ్డని ఆహుతి చేస్తామా? మురళికీ, అతని తల్లికీ మనమీద పగలేదు. మనకే వాళ్ల పైన పగ ఉంది. అపకారికి ఉపకారం చేయడమే ఉత్తముల లక్షణం" అని మా అమ్మ అన్నది. ఆమె యీ విధంగా మా నాన్నతో మాట్లా డటం తన జీవితంలో అదే మొదటిసారి. చివరికి మా నాన్న సరేనన్నారు. కండువా ఝుమ్మన్నారు.

గంట గడిచింది. క్షణం ఒక యుగంగా గడిచింది మాకు. మా నాన్న తిరిగి వచ్చారు. ముఖం వివర్ణమై ఉంది. వచ్చి అలాగే కుర్చీలో కూలబడ్డారు. "ఏంజరిగిందండీ?" అని అమ్మ అడిగింది. జరిగినదంతా పూస గ్రుచ్చినట్లు చెప్పారు. నా నెత్తిన పిడుగు పడ్డట్లయింది. మురళి తన మనసు మార్చు కున్నాడుట. నన్ను పెళ్లి చేసుకోనని ఖచ్చితంగా చెప్పాడుట. మీరు మా అమ్మాయిని పెళ్లి చేసుకోనప్పుడు మీ డబ్బుమాత్రం మా కెందు కని మా నాన్న చెక్కును వాపసు చెయ్యబోయా రుట. అప్పుడు మురళి తల్లి అడ్డువచ్చి మా నాన్న చేతులు పట్టుకొని "యివి చేతులు కావు;

మీ కాళ్లనుకోండి. మురళి మొదటిసారి మీ యింటినుండి తిరిగివచ్చినప్పుడు తన తండ్రి విషయం నన్ను అడిగాడు. నిజమేనని చెప్పాను. 'వారి డబ్బు వారికి యిచ్చివేయడం ధర్మం కాదా?' అని అడిగాడు. 'అవును, నాయనా. ఆ కళంకం మనపైన ఉండిపోయింది. ఇలాంటి ఆలోచన నాకెన్నడూ తట్టలేదు. వెంటనే చెక్కు రాసి యివ్వు' అన్నాను. కాబట్టి యీ డబ్బుకూ, పెళ్లికీ ఏమీ సంబంధంలేదు. నా భర్త చేసిన తప్పును మన్నించి యీ చెక్కు తీసుకోండి. మీ అమ్మాయి మాయింటి కోడలు కావడమంటే అది నా అదృష్టం. కాని మురళి ఎందుకో మనసు మార్చుకున్నాడు. కారణం చెప్పడు. వాడి ఆనందమే నా ఆనందం. వాడి దుఃఖమే నా దుఃఖం" అని ఆమె అందిట. ఇదంతా విని నాకు మతి చెడిపోయినట్లయింది. మురళి యీవిధంగా అకస్మాత్తుగా మారిపోవడానికి కారణం ఏమిటో ఊహించలేకపోయాను. "నేనే స్వయంగా వెళ్లి మాట్లాడుతా, నాన్నా" అని పలికి బయల్దేరాను. "లాభం లేదమ్మా!" అని ఆయన అన్నారేగాని నన్ను అడ్డలేదు.

మురళి తోటలో కూర్చుని దీర్ఘంగా ఆలోచిస్తున్నాడు. నన్ను చూడ్డంతోటే ముఖం చాటు చేసుకున్నాడు.

"మీరు నాన్నగారితో చెప్పింది నిజమేనా? నేనేం పాపం చేశానని యీవిధంగా పరీక్ష చేస్తున్నారు?" అని అడిగాను.

"రాధా, నన్ను క్షమించు. నా మనసు విరిగిపోయింది. కారణంతో నిమిత్తంలేదు. నిన్ను పెళ్లి చేసుకోలేను. ఇదే నా అంతిమనిర్ణయం" అని అతడు చరచరా వెళ్ళబోయాడు. నేను నిర్ఘాంతపోయాను. మగజాతిపైనే నాకు హేయభావం కలిగింది.

"మురళీ, ఆగు! నీ తండ్రి మోసగాడు. నా తండ్రి ధనం అపహరించి స్వామిద్రోహం చేశాడు. ఆ గుణమే నీకూ అబ్బింది. నీవూ మోసగాడివే. నా హృదయాన్ని అపహరించి నా జీవితాన్ని నాశనం చేశావు" అని కోపం పట్టలేక అనేశాను. అతడు ఆ మాటలు విని ముఖం వంచుకొని వెళ్ళిపోయాడు.

నేను బల్లకట్టుమీద కాలవను దాటుతున్నాను. బల్లకట్టు బావయ్య తత్వం పాడుకుంటూ నీళ్లల్లోకి గడ వేస్తున్నాడు. వడిగా ప్రవహించే నీళ్లల్లోకి చూశాను. లోకమంతా మా ఉభయుల ప్రేమను పరిహసిస్తున్నట్లనిపించింది. ఈ పరాభవాన్ని భరించి జీవచ్ఛవంలా బ్రతికేకంటే ఆత్మహత్య చేసుకోవడం మంచిదనిపించింది. నా మెదడులో సుడిగుండాలు తిరిగినట్లైంది. ఆత్మహత్య పిరికిపందల పని అని మరుక్షణానే తోచింది. విధి మానవ జీవితాలతో ఎందుకిలా చెలగాటమాడుతుందో అర్థం కాలేదు.

కాకినాడనుండి నాకు సంబంధం వచ్చింది. దొంగచాటుగా ఏభైవేలు వరకట్నం సమర్పించుకుంటేనేగాని నా పెళ్లి డాక్టర్ రాఘవరావుతో జరగలేదు. మురళి తల్లి నా పెళ్లికి వచ్చి తన కొడుకు తరఫున ఒక వజ్రాలహారం చదివించింది. ఆ చదివింపు వినగానే పెండ్లిపందిరిలోని పెద్దలంతా నోళ్లు తెరిచి ఆ హారంవైపు చూశారు. స్నేహం అంటే అదీ అని కొందరనుకున్నారు. కాని డాక్టరు రాఘవరావుమాత్రం శంకించినట్లు శోభనంగదిలో గ్రహించాను.

"ఈ మురళి ఎవరు? అంత విలువైన హారాన్ని బహూకరించడంలో ఆంతర్యం ఏమిటి?" అని ఆయన ప్రశ్నించారు. నేను జరిగినదంతా విపులంగా చెప్పాను.

"మురళి పెళ్లి చేసుకోపోవడానికి బలమైన కారణం ఉండి ఉంటుంది. లేకపోతే ఎందుకు చేసుకోడు?" అని ఆయన అన్నారు.

నాలోనే ఏదో దోషం ఉందని ఆయన అనుమానించినట్లు గ్రహించాను. నాలో ఏ దోషమూ లేదు. "నేను శారీరకంగా ఏ పాపమూ చెయ్యలేదు. నమ్మితే నమ్మండి; లేకపోతే లేదు" అని దుఃఖించాను. ఆయన చిరునవ్వు నవ్వుతూ నన్ను దగ్గరికి తీసుకున్నారు.

సంవత్సరం గడిచిపోయింది. కాకినాడలో ఇంతవరకూ మా సంసారం సుఖంగా గడిచిపోయింది. పురుడు పోసుకోను పుట్టింటికి వచ్చాను. కాలవపైన వంతెన వెలసింది. శత్రువులుగా ఉన్న రెండు కుటుంబాలకూ స్నేహం కలిసి ఉభయులమధ్యా రాకపోకలు హాయిగా సాగిపోతున్నాయట. చాలా సంతోషించాను. గర్భవతిగా ఉన్నానేమో భోజనానికి తీసుకువెళ్లింది; సూడిదలిచ్చింది మురళి తల్లి. నా పెళ్లి అయ్యేవరకు మనస్థిమితం లేకుండా క్షణం ఒక యుగంగా గడిపాడుట మురళి. నా వివాహం అయిన తర్వాత అతని మనసు కుదుటపడిందిట. కాని అతని ముఖంలోని జీవకళంతా మటుమాయమైపోయిందిట. ఇప్పుడు కాకినాడలోనే ఉంటున్నాడట. వారానికొకసారి వచ్చి వెళ్లుతున్నాడట. "రాధకు అన్యాయం చేశాను. భగవంతుడు నన్ను క్షమించడు" అని చాలాసార్లు అన్నాడుట. నాకు ఎక్కడలేని దుఃఖం పొంగివచ్చింది.

నాకు ఒక శుభఘడియలో సుపుత్రుడు జన్మించాడు. "మురళి పేరు పెట్టుకుంటానమ్మా" అని మా అమ్మతో అన్నాను.

"వద్దమ్మా. లోకులు కాకులు. నీకూ, అతనికీ ఏమో సంబంధం ఉందని ఇప్పటికే నిందలు వేస్తున్నారు" అని మా అమ్మ అంది.

"లోకులు కాకులు. మనం ఎంత భయపడితే అంత నెత్తినెక్కి కూర్చుంటారు. బాబు పేరు మురళీకృష్ణ" అని అన్నాను. మా నాన్న హర్షించారు.


బారసాలకు నా భర్త వచ్చారు. మురళీకృష్ణ పేరు పెట్టినందుకు సంతోషించారు. కాకినాడలో ఒక పెద్ద నర్సింగ్‌హోమ్ కట్టించి


అచేతనమైన
లోహంకోసం
ధనాన్ని
వ్యయం చేయకండి

గజ్జి దురద

మీ చర్మములోగల కోట్లకొలది సూక్ష్మరంధ్రములలో అనేక విధములగు క్రిమి జాలములు దాగియుండి చర్మమునకు దురద, పగుళ్ళు, కలిగించుటేకాక గజ్జి, చర్మము రాలుట, చర్మము మంట, చీడ, తామర, పొడ, మొటిమలు, పాదములలో దురద, తదితర లక్షణములను పుట్టించును. సాధారణ చికిత్సల ద్వారా క్రిములు నశించకుండుటచే తాత్కాలిక ఉపశాంతి మాత్రమే కలుగును. శాస్త్రోక్తముగా తయారైన నిక్సోడెర్మ్ (NIXODERM)తో వెంటనే క్రిములు నశించుట వేగాక మీ చర్మము మృదువుగాను, శుభ్రముగాను ఉండుటకు యీ మందు తోడ్పడగలదు. చర్మవ్యాధులకు కారకమైన క్రిములను నిశ్చయముగా సంహరించు నిక్సోడెర్మ్ (NIXODERM)ను నేడే మీ కెమిస్టు వద్ద కొనండి.






## విడని బంధం!

శ్రీ అజిత్ ప్రసాద్ జైన్‌కు నచ్చచెప్పి, రాజీనామా ఉపసంహరించుకొని ఉత్తర ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్ష పదవిలో కొనసాగేటట్లు చేశారు ఇటీవల ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ.

నట్లు, దీపావళిరోజున ప్రారంభించబోతున్నట్లు చెప్పి మా అమ్మగారిని, నాన్నగారిని ఆహ్వానించారు. నన్ను కాకినాడకు తీసుకుపోయారు.

దీపావళి పండుగ. కృష్ణభగవానుడు తమస్సును ఛేదించి లోకానికి వెలుగునిచ్చిన రోజు. ఈ రోజు మావారు నిర్మించిన నర్సింగ్‌హోమ్ ప్రారంభోత్సవం. పట్టణంలోని పెద్దలంతా హాజరయ్యారు. నా భర్త ధనవంతుడు కాదు. అయినా ఇంత పెద్ద భవనం ఎలా నిర్మించగలిగారా అన్న సందేహం నాలో జనించింది. నా తల్లి తండ్రులు కూడా చకితులైపోయారు. అప్పుడు నా భర్త మావద్దకు వచ్చి "ఏ మహానుభావుడు యీ ఉచిత నర్సింగ్‌హోంను కట్టించి నాకు బహూకరించాడో ఆయనను మీకు పరిచయం చేస్తాను. రండి" అని మమ్మల్ని ఒక గదిలోకి తీసుకువెళ్లారు. మేమంతా స్తంభించిపోయాం. మా కన్నులను మేమే నమ్మలేకపోయాం. మురళి రోగుల మంచంమీద పడుకున్నాడు. అతని ప్రక్కనే కుర్చీలో అతని తల్లి కూర్చుంది. ఆవిడ లేచినిలబడి మమ్మల్ని దగ్గరికి రమ్మంది.

## త్యాగమూర్తి

నన్ను చూడడంతోటే మురళి ముఖం త్రిప్పేసుకున్నాడు.

నా భర్త అతనివద్దకు వెళ్లి ఆప్యాయంగా భుజంపై చెయ్యివేసి "మురళీ! రాధ వచ్చింది. పాపాయి మురళీకృష్ణుణ్ణి తీసుకు వచ్చింది. విధి బలవత్తరమైంది. రాధను ఒక్కసారి పలకరించు" అని అన్నారు.

మురళి గుండె రాయిచేసుకొని నావైపు చూశాడు. భయంతో నా శరీరం కంపించిపోయింది. చంకలోని బిడ్డను మా అమ్మకందించి "మురళీ!" అని పెద్దగా అరిచి అతని పాదాల వద్దకు వెళ్లాను. నా కన్నీటిధారలతో అతని పాదాలను కడిగాను.

"వద్దు, రాధా, వద్దు. దూరంగా వెళ్ళు" అని మురళి అన్నాడు.

నా భర్త నా భుజాలపై చేతులువేసి నా తల్లితండ్రులవద్దకు తీసుకువచ్చారు. "మురళి నా ప్రాణస్నేహితుడు. అతనికోసమే నేను రాధని పెళ్లి చేసుకున్నాను. పెద్దలు చేసిన అపచారాలకూ, దోషాలకూ అమాయకులైన పసిపిల్లలు బలికావలసివస్తుందనడానికి యీ మురళి ముఖంమీది కుష్ఠురోగమే తార్కాణం. అతని తండ్రి చెడుతిరుగుళ్లు తిరిగి యీ వ్యాధిని అమాయకుడైన మురళికి సంక్రమింపచేశాడు. మురళిని మీరు అవమానించిన మర్నాడు మనను చలించి కాకినాడకు వచ్చాడు. అతని ముఖకవళికలు మారిపోవడం చూసి రక్తాన్ని పరీక్ష చేయించాను. వెంటనే అతనికి యీ వ్యాధిని గురించి తెలియజేశాను. అతని దుఃఖానికి మేర లేకపోయింది. ఒక అమాయకురాలి గొంతు కోయడం అతనికి యిష్టంలేకపోయింది. జరిగినదంతా చెప్పాడు. నేను రాధను పెళ్లి చేసుకుంటేనేగాని అతనికి మనశ్శాంతి లేదని చెప్పాడు. చివరికి నేను అంగీకరించాను. అందువల్లనే మురళి రాధను పెళ్లి చేసుకోలేదు. అతడు త్యాగమూర్తి" అని నా భర్త ఖాతో అన్నారు. మురళి త్యాగమూర్తి. ★